## ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చే వరకు డిగ్రీ సెమిస్టర్

# పరీక్షలు బహిష్కరణ





**నల్లగొండ నవభూమి** : తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం అందించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో అన్ని యూనివర్సిటీల పరిధిలో జరిగే పరీక్షలను యధావిధిగా బహిష్కరిస్తామని తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. గతేడాది దసరాకు ముందు నుంచి వివిధ దశల్లో ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ఈ నెల 2 నుంచి జరగాల్సిన డిగ్రీ కాలేజీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను కళాశాలల యాజమాన్యాలు బహిష్కరించాయి.అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో ఈ నెల 11 నుంచి జరగాల్సిన వివిధ డిగ్రీ సెమిస్టర్ థియరీ పరీక్షలను సైతం బహిష్కరించి ఆందోళన కొనసాగిస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసే వరకు ఎలాంటి పరీక్షలు నిర్వహించమని పేర్కొంటూ మంగళవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అవ్వాల రవి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డిను వేర్వేరుగా కలిసి విన్నవించారు. ఈ నెల 16 వరకు జరిగే పరీక్షలను యూనివర్సిటీ వాయిదా వేయగా అదేబాటలో 17 నుంచి జరిగే పరీక్షలను సైతం బహిష్కరిస్తున్నామని ఇందుకు వర్సిటీ సహకరించి తమకు న్యాయం చేయాలని కోరారు.విద్యా మండలి చైర్మన్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ అఫిలియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, భువనగిరి జాగృతి విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ చాప్టర్ అధ్యక్షుడు, నల్లగొండలోని నీలగిరి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మారం నాగేందర్ రెడ్డితో పాటు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రామకృష్ణ, నల్లగొండ సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య యాదవ్, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ కళాశాల యాజమాన్యాలు పి.భాస్కర్‌రావు, హనుమంతు యాదవ్, ధనుంజయ్, డి.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకలు








నవభూమి
నల్లగొండ
అనుబంధం
16 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:4
www.epaper.navabhoomi.in


## రుణమాఫీ లెక్క రైతు భరోసా కూడా

# కథ కంచికేనా

### ◆ సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు



**గరిడేపల్లి నవభూమి** రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాటికి రైతులందరికీ రైతు భరోసా నిధులను వారి ఖాతాలలో జమ చేస్తామని చెప్పి ఇన్ని రోజులు అవుతున్నా, లక్షలాది మంది రైతుల ఖాతాలలో నేటికీ కూడా రైతు భరోసా నిధులు జమ కాలేదని సిపిఐ మండల కార్యదర్శి పోక వెంకటేశ్వర్లు అన్నారు.ఈరోజు గరిడేపల్లి మండలం గానుబండ గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల విషయంలో ఈ ప్రభుత్వం చెప్పేదానికి, చేసే దానికి పొంతన లేకుండా పోయిందని, ఏ ఒక్క మాట కూడా కరెక్ట్ గా ఉండటం లేదని, రైతు రుణమాఫీ విషయంలో అందరి రైతులకు నేటికీ కూడా రుణమాఫీ చేయకుండా, రుణమాఫీ చేసినామని, పూర్తి అయిందని ప్రచారం చేసుకుంటున్నారని, గ్రామాలలోకి వెళ్తే రైతులు వాస్తవాలు చెప్తారని ఆయన అన్నారు.2 లక్షల పైన తీసుకున్న ఋణం తీసుకున్న వారు, పై పైసలు చెల్లిస్తే వెంటనే రెండు లక్షల రూపాయలు వాళ్ళ ఖాతాలో జమ చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, వారి మంత్రివర్గ సహచరులు చెప్పి మాట తప్పారని ఆయన అన్నారు.అందరికీ రుణమాఫీ చేయకుండానే రుణమాఫీ పూర్తి అయింది అని చెప్పుకోవడం సిగ్గుచేటని రైతులు వద్దకు వస్తే నిజాలు చెప్పుతారని ఆయన అన్నారు.రైతు భరోసా నిధులు కూడా సాగదీస్తూ సాగదీస్తూ అధికారంలోకి వచ్చి రెండో సంవత్సరం అవుతున్నా ఇంతవరకు ఒక కారు కు కూడా రైతు భరోసా నిధులను జమ చేయలేదని, ఇంకా రెండు రోజులు పోతే రైతు భరోసా కూడా పూర్తయింది, అందరి రైతుల ఖాతాలలో పైసలు జమ చేసినామని చెప్పుకున్నా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.రైతుల విషయంలో మోసం చేసిన పాలకులు ఎవరు ముందరపడ్డ చరిత్ర లేదని,రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల ఓట్ల కోసం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని,రైతు రుణమాఫీని మిగిలిన రైతులకు కూడా ఇచ్చి, రైతు భరోసాను రైతులందరి ఖాతాలలో జమ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య కుందూరు వెంకటరెడ్డి పోకల ఆంజనేయులు షైక్ నబిసాహెబ్, ఈద సైదులు, షేక్ పీరసాహెబ్, పోకల నర్సింహారావు, పంగ సైదయ్య, పాలేల్లి సైదులు, శేషమ్మ,సాంబయ్య, నందిపాటి కాశయ్య, తాళ్ల తిరపయ్య, మెండే వెంకటేశ్వర్లు, లింగరాజు, ముండ్ల కోటయ్య, పెంటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలి



## సబ్ కలెక్టర్ అమిత్ పుట్టిన రోజున

### ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు, హాస్టల్ విద్యార్థినులకు జన్మదినాన బెడ్ షీట్లు





**మిర్యాలగూడ ఏప్రిల్ 15:-** పాఠశాలకు ఏదైనా అవసరం ఉంటే తన వంతు సహకారం అందిస్తానని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ మండలం ఆలగడప మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు అందజేసి విద్యార్థులతో సరదాగా మాట్లాడి పాఠశాలకు ఏదైనా కావాలన్నా నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. సబ్ కలెక్టర్ పుట్టినరోజు పేద విద్యార్థుల మధ్య జరుపుకోవడంతో విద్యార్థులు ఎంతో సంతోషించారు. అదేవిధంగా పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం విద్యార్థినులకు బెడ్ షీట్లను అందజేశారు. సబ్ కలెక్టర్ అమిత్ ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎన్.హరిబాబు, మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్, ఆర్ఐమీ సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, హాస్టల్ వార్డెన్ సావిత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు

### కప్రాయపల్లి గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరించిన నాయకులు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 15** బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జి చిక్క కృష్ణ అన్నారు.మండలంలోని కాప్రాయపల్లి గ్రామంలో మంగళవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో, ఘర్ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై పార్టీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని దేవాలయాలు చెరువులు సందర్శించి వాడవాడన తిరుగుతూ బిజెపి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందిస్తున్న ప్రతి ఒక్క పథకంపై అవగాహన కల్పించే బాధ్యత ప్రతి బిజెపి కార్యకర్తపై ఉందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లె కాడి బసవయ్య నాయకులు నోముల గణేష్ మండల కార్యదర్శి గంగాదేవి విజయ్,బూత్ అధ్యక్షులు వెంకటస్వామి, మేకల రవీందర్ రెడ్డి ,గంగదేవి జంగయ్య, గంగాదేవి సుభాష్ ,బాల గణేష్, తదితరులు ఉన్నారు



# ఘనంగా పుట్టిన రోజు వేడుకలు



**గరిడేపల్లి నవభూమి:** మండల సోషల్ మీడియాప్రధాన కార్యదర్శి తెలిబాటి నరేష్ పుట్టినరోజు సందర్భంగా.. కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపిన.. హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి గారు బీఆర్ఎస్ నాయకులు, యూత్.. మరియు హుజూర్నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్.ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని చెన్నపట్నం ఫిల్టర్ కాఫీ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ.. అన్న గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.. తెలిపారు.ఈ కార్యక్రమంలో..లి గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణ నాయక్, హుజూర్ నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సర్వారం పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శెంబిరెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ లంకెపల్లి నాగార్జున, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, గరిడేపల్లి మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, గరిడేపల్లి మండల ఉపాధ్యక్షుడు పెండ వెంకట రాములు, ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నియోజకవర్గ ఇన్చార్జి ఇంజమూరి రాజేష్, బీఆర్ఎస్ నాయకులు రామస్వామి,గరిడేపల్లి బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా సభ్యులు రేవూరి వీరస్వామి, మాజీ ఎంపీటీసీ లు కడప ఇస్సాకు, శోభన్ బాబు, బీసీ సెల్ అధ్యక్షుడు కీత నాగరాజు, హుజూర్ నగర్ బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పిడిమర్తి అంజి, పెండెం వీరయ్య, గ్రామ శాఖ గ్రామ శాఖ అధ్యక్షుడు చామకూరు అంజి, గోపాల్, కరుణాకర్, నరహరి, చింతల సతీష్, మరియు %దీ=ా% నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలి

◆ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బందికి సబ్ కలెక్టర్ అమిత్ హితవు










**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 15:-** మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. మంగళవారం ఆయన జన్మదినం సందర్భంగా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ లోని తహసీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టిన సుమారు ఏడున్నర నెలల్లో ప్రజల, ప్రభుత్వ పనులు సజావుగా సాగుతున్నాయని, మరింత పటిష్టంగా మెరుగ్గా సేవలు అందించాలని ఆయన కోరారు. డివిజన్ కు మంచి పేరు తీసుకు రావాలని ఆయన కోరారు. అదేవిధంగా జర్నలిస్టులు కేక్ కట్ చేసి, పూలమాలలు, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డైమండ్ చెస్ అకాడమీ, నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ డైమండ్ మాషెట్టి శ్రీనివాస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపగా, సీనియర్ జర్నలిస్ట్ ఖాజా హమీదుద్దీన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు శాలువాతో సత్కరించి, కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాస్ శర్మ, మిర్యాలగూడ, దామరచర్ల? మాడుగులపల్లి, తహసిల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ లాల్, సురేష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ లు ఎండి.అస్లాం, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, మంద సైదులు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్న సంగీత దర్శకుడు కోటి

**యాదగిరిగుట్ట, నవభూమి :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు సాలూరి కోటేశ్వర్ రావు (కోటి) దర్శించుకున్నారు. మంగళవారం స్వామి వారి కొండపైకి చేరుకున్న ఆయన స్వయంభూ లక్ష్మి నరసింహస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు స్వామి వారి ప్రసాదం అందజేశారు. స్వామివారి చరిత్ర, క్షేత్రానికి సంబందించి ఆల్బమ్ చేసేందుకు సంకల్పించినట్లుగా కోటి తెలిపారు.



## ఆరు గ్యారంటీలు అమలు చేయాలి : తుమ్మల వీరారెడ్డి



**కట్టంగూర్, నవభూమి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసి అర్హులైన వారికి పింఛన్లు, ఇండ్ల స్థలాలు, రైతు భరోసా, రుణమాఫీ చేయాలని సీపీఎం పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. సమస్యల పరిష్కరం కోసం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట పాదయాత్ర మంగళవారం ముగిసిన అనంతరం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటికి అమలుకు నోచుకోవడం లేదన్నారు.అయిటిపాముల లిస్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించి పేదలకు న్యాయం చేసి కబ్జాలో ఉన్న వాళ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పెండింగ్ లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, వంటిపాక వెంకటేశ్వర్లు, కుమ్మల శంకర్, ఇటికాల సురేందర్, కట్ట బక్కయ్య, గుడుగుండ్ల రామకృష్ణ, చిలుముల రామస్వామి, మురారి మోహన్, గడగోజు రవీంద్రాచారి, జాల రమేశ్, ఉట్కూరి సుజాత, శ్రీను., జాల అంజనేయులు, చిలుకూల సైదులు, లక్ష్మయ్య, ముసుకు రవీందర్ పాల్గొన్నారు.

## వరంగల్ సభ తర్వాత రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**యాదాద్రి నవభూమి :** బీఆర్ఎస్ వరంగల్ సభ తర్వాత రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. రజతోత్సవ సభ విజయవంతం కోసం యాదాద్రి జిల్లా వలిగొండ మండలంలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి యాదాద్రి ఆలయం వరకు బీఆర్ఎస్వీ విద్యార్థులు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. వరంగల్ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుంది. సబ్బండ వర్గాలు కదిలివస్తున్నాయ్. వరంగల్ సభ ఓ రేంజ్‌లో ఉంటుంది. బీఆర్ఎస్ ఏది చేసినా సంచలనమే. వరంగల్ సభ కూడా అలానే ఉంటుంది. ఇవ్వాళ అందరిలో చైతన్యాన్ని స్ఫూర్తిని నింపేలా బీఆర్ఎస్వీ విద్యార్థులు పాదయాత్ర చేపట్టారు. ఇవ్వాళ ప్రజలకు కష్టం వస్తే మా కేసీఆర్ ఉంటే బాగుండు అని అంటున్నారు. కేసీఆర్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారు. ప్రతి రైతు మనసులో కేసీఆర్ వున్నారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు.గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కనబడితే తన్ని తరిమేసే రోజులు వచ్చాయి. ఎక్కడికక్కడ ప్రజలను పీక్కొని తింటూ కాంగ్రెస్ నాయకులు బలిచారు. మంత్రులు అయితే కమిషన్లు తింటున్నారు. ప్రజల సొమ్మును, ప్రభుత్వం సొమ్మును దోచుకొని తింటున్నారు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, పార్టీ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### బీఆర్ఎస్ రజతోత్సవ సభకు

# వేలాదిగా తరలిరావాలి

**కట్టంగూర్, నవభూమి :** ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల కేంద్రంలోని సత్యసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమ పార్టీగా మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదిన్నర రేవంత్‌రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నట్లు తెలిపారు. రజతోత్సవ సభ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభంమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని ఎద్దేవా చేశారు. ఉద్యమ సమయంలో అందరి కష్టాలు తెలుసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.



ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని ప్రజలు నమ్ముతున్నారన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మా, నాయకులు గుర్రం సైదులు, దాసకి సంజయ్, గుండగోని రాములు, పెద్ది బాలనర్సయ్య, నకిరేకంటి నర్సింహ్మా, మునుగోటి ఉత్తరయ్య, మంగదుర్ల వెంకన్న, నోముల వెంకటేశ్వర్లు, దేవరకొండ నరేశ్, చౌగోని జనార్దన్, అంతటి శ్రీను, గుండమల్ల పురుషోత్తం, బీరెల్లి ప్రసాద్, జిల్లా యాదయ్య, జానీ పాష, బెల్లి సుధాకర్. రెడ్డిపల్లి మనోహర్, లింగస్వామి, పోతరాజు నగేశ్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మి

# గోసపడుతున్న ప్రజానీకం

**వలిగొండ, నవభూమి :** కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మి తెలంగాణ ప్రజానీకం గోసపడుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వలిగొండ మండల పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వేములకొండ గుట్ట నుండి యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వల్లమాల్ల కృష్ణ, పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రను ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మోసపు వాగ్దానాలను నమ్మి ఓట్లు వేసిన తెలంగాణలో వ్యవసాయం నాశనం అయిపోయి రైతులకు ఏడుపే మిగిలిందని, మహిళలు, కూలీలు, ఆటో కార్మికులు, యువజనులతో పాటు యావత్ తెలంగాణ సమాజం మోసపోయి గోసపడుతుందన్నారు. కేసీఆర్ పాలనే బాగుందని, కేసీఆర్ ఉంటే బాగుండేదని తెలంగాణ సమాజంలో చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ 27వ తేదీన వరంగల్ మహాసభకు లక్షలాదిగా తరలివచ్చి కేసీఆర్‌కు మరింత శక్తిని అందించి జయప్రదం చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. యువజన విభాగం, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర జయప్రదం కావాలని ఆకాంక్షించారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల నుండి లక్షలాదిగా రజితోత్సవ మహాసభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ అధ్యక్షుడు గొంగడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, చింతల వెంకటేశ్వరరెడ్డి, క్యామ మల్లేశం, పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, పడమటి మమతా నరేందర్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, కొమరెల్లి సంజీవరెడ్డి, డేగల పాండరీ, కునపురి కవిత, పల్చం రమేశ్, గూడూరు శేఖర్ రెడ్డి, జానీ అప్రోచ్, మద్దెల మంజుల పాల్గొన్నారు.





# సమతుల ఆహారం అందరూ అలవర్చుకోవాలి

## దామరచర్ల ఐసిడిఎస్ పిఓ చంద్రకళ





**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 15:-** సమతుల ఆహారం అందరూ అలవాటు చేసుకోవాలని దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పిఓ ఎన్. చంద్రకళ కోరారు. పరిధిలోగల వేములపల్లి మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ లో పోషణ పక్షం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలకు, గర్భిణి, బాలింతలకు, తీసుకోవలసిన పోషకాహారం, ఆరోగ్యం బాలల హక్కులు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు వారికి వివరించారు. ప్రతిరోజు భోజనంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని చిరుధాన్యాలు, పప్పులు, పాలు, గుడ్లు, ఆకుకూరలు, మునగకాయలు, పల్లీలు, బెల్లము, నువ్వులు, ఎండు ఖర్జూర మొదలైన ఆహారాలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. పాపకు అన్నప్రాసన అక్షరాభ్యాసం, గర్భవతులకు శ్రీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం,హెల్త్ సూపర్వైజర్ శాంతా, ఏపీఎం నిజాముద్దీన్, అంగన్వాడి సూపర్వైజర్ పరిమి రజిని, జే.నాగమణి హెల్త్ సిస్టర్స్ శైలజ, కవిత, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, పిల్లలు, బాలబాలికలు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గరిడేపల్లి మండల తాసిల్దార్ కవిత

## పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ

**గరిడేపల్లి నవభూమి:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రాయని గూడెం ఆధ్వర్యంలో కీతవారిగూడెంలో ఈరోజు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గరిడేపల్లి మండల తాసిల్దార్ బండ కవిత పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ . ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు కింటాకు 500 బోనస్ మధురంగా పొందవచ్చు అని ప్రభుత్వం రైతుల డబ్బులను వారం రోజుల లోపల వారి ఖాతాలో నమోదు చేస్తుందని అన్నారు రైతులు కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకుని తమ ధాన్యాన్ని అధిక ధరకు అమ్ముకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనజ.రియాజ్ సంఘ డైరెక్టర్లు వీరస్వామి మంగళగిరి కృష్ణ పెమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ కడప రజిత సుకన్య పోటు నాగేశ్వరావు బొల్లెపల్లి రామనాథం సంఘా సిబ్బంది సీఈఓ కనకయ్య దొంగరి శ్రీనివాస్ పాలేల్లి అంజయ్య నకిరేకంటి సాయిలు మండల కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు యాదవ్ గుండు రామాంజిగౌడ్ ముత్తినేని సురేష్ బాల్త్యారి సందీప్ ముత్తినేని సుబ్బయ్య మంగళగిరి నాగరాజు పొర్ల వెంకటేశ్వర్లు గుండు సైదయ్య జుట్టుకొండ అంజయ్య ముత్తి నేని కోటేశ్వరరావు ఎస్కే సైదా హుస్సేన్ కాత్రేవుల సైదులు పాల్గొన్నారు



# పౌష్టికాహారంతో అందరి ఆరోగ్యం

## ఎంపిడిఓ శర్మ





**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 15:-** పౌష్టికాహారంతోనే అందరి ఆరోగ్యమని మిర్యాలగూడ మండల ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అన్నారం సెక్టార్ టేక్యాతండాలో ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు పిల్లలు అంగన్వాడీలో అందించే పేరు పోషకాహారం తీసుకొని ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని గర్భిణీలు నార్మల్ డెలివరీ అయ్యేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్నారం సెక్టర్ సూపర్వైజర్ ఎస్ రాధిక మాట్లాడుతూ అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లల్ని గుర్తించి వారి పోషణ స్థాయి పెంపొందించాలని, తక్కువ ధరలో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాల గురించి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అన్నారం సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసి పోషకాహార ప్రదర్శించారు. కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిఓ ఎం.కళావతి, అంగన్వాడీ టీచర్లు కమల కవిత ఝాన్సీ ఆశా వర్కర్లు లక్ష్మి, సునీత పంచాయితీ కార్యదర్శి తాహెరా సుల్తానా, గ్రామస్తులు తల్లులు పాల్గొన్నారు

# గరిడేపల్లి మండలానికి వచ్చిన వంట పాత్రలు

**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండలంలో ప్రభుత్వం వారి నుండి (37) పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వంట వండుటకు వంట పాత్రలు వచ్చినవి .ఇట్టి పాత్రలు మండల విద్యాధికారి పానుగోత చత్రు నాయక్ ఆధ్వర్యంలో 37 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సువర్ణ, కనకయ్య ,నరసకుమారి, నాగమణి ,నాగమణి, ప్రసన్న కుమారి,పిచ్చయ్య, వెంకటేశ్వర్లు తో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హైమావతి, వెంకటేశ్వర్లు. బాల సైదిరెడ్డి , సైదులు, గోవిందు ,రాజారావు పాపయ్య ,రవి నాయక్ ,కృష్ణయ్య వీరబాబు, విజయలక్ష్మి , సైదిరెడ్డి లక్ష్మీనారాయణ ,రజిత, నాగేశ్వరరావు వీరస్వామి ,సిఆర్పిలు పాల్గొన్నారు . గతంలో ఇచ్చిన పాత్రలు చాలావరకు పాడైపోయినందున ఈ వంట పాత్రలు వచ్చినందుకు మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.





# హెచ్ ఎన్ఎస్ బ్రదర్స్ లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో హెచ్ ఎన్ఎస్ బ్రదర్స్ లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న ప్రజలు మరియు గారకుంట తండా ప్రజలు 110 మంది పాల్గొన్నారు కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 36 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని అన్నారు వీరిని సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు అదేవిధంగా గ్రామంలో హెచ్ ఎన్ఎస్ బ్రదర్స్ మరెన్నో సేవా కార్యక్రమాలునిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆప్తాల మాలజిస్ట్ బంగారు స్వాతి క్యాంపు ఆర్గనైజర్ బాణాల వీరేందర్ చారి హెచ్ ఎన్ ఎస్ బ్రదర్స్ సభ్యులు కార్యక్రమం నిర్వాహకులు గుగులోతునరేందర్ నాయక్ బచ్చలకూరి కోటయ్య భానోతు రవీందర్ గుగులోతు వెంకట్రామ్ నాయక్ జెత్య రవి చిన్ని తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చెట్టుకు ఉరి వేసుకున్న గుర్తు తెలియని వ్యక్తి



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 15:-** బీమిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని వేప చెట్టుకు టవల్తో వేలాడుతూ 30-35 సంవత్సరాల వయస్సున్న ఒక గుర్తు తెలియని పురుషుడి మృతదేహం వేలాడుతూ కనిపించిందనీ మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సిబ్బంది రూరల్ పోలీసు స్టేషన్కు సమాచారం అందించారు. ఒక పశువుల కాపరి గమనించి, స్టేషన్ మాస్టర్కు సమాచారం అందించారు.పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతుడు రెండు మూడు రోజుల క్రితం టవల్తో ఉరి వేసుకున్నట్లు గమనించామని రూరల్ ఎసఐ లక్ష్మయ్య తెలిపారు. మృతదేహం పక్కన ఒక చొక్కాలో ఈ నెల 12 నాటి సికింద్రాబాద్ నుండి సెరామ్ (కర్ణాటక)కు రైల్వే టికెట్ పోలీసులకు లభించింది. మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన ఎవరైనా మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఫోన్ నంబర్ 8712670189, మిర్యాలగూడ రూరల్ సీఐ 8712670151లకు ఫోన్ చేయాలని కోరారు.

# దేవుడికి పెట్టిన దీపం అంట్టుకుని నకిరేకల్లో అగ్నిప్రమాదం

**నకిరేకల్, నవభూమి :** నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని వీటి కాలనీలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇంట్లో దేవుడికి పెట్టిన దీపం అంటుకోవడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు పక్కనే ఉన్న మరో రెండు ఇళ్లకు వ్యాపించాయి. పొగ భారీగా కమ్ముకోవడంతో ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు చర్యలు చేపట్టింది. మంటలు ఇంట్లోని గ్యాస్ సిలిండర్లకు అంటుకోకముందే ఫైర్ సిబ్బంది అప్రమత్తమై వాటిని వెలుపలికి తీసుకువచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. మంటలను ఫైర్ సిబ్బంది పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చింది.

